తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
10 ఆగష్టు 2026
పేజీలు : 8

# వరుణ యాగానికి ఏర్పాట్లు పూర్తి

## సీఎం రేవంత్ రెడ్డి రాకతో భారీ భద్రత



**నాగార్జునసాగర్ ఆగస్టు 9 ( జనంసాక్షి )** రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ విజయ్ విహార్ ఆవరణలో కృష్ణా నది ఒడ్డున నిర్వహిస్తున్న వరుణ యాగానికి రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నా నేపథ్యంలో లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం ఆయన స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, తో కలిసి మరోసారి వరుణ యాగం ఏర్పాట్లను పర్యవేక్షించారు.ముందుగా బీసీ సంక్షేమ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ ను పరిశీలించారు. అనంతరం విజయ విహార్ వెనుక వైపున కృష్ణ నది ఒడ్డున ఏర్పాటు చేసిన వరుణ యాగం యాగశాల, హోమ గుండాలు, వరుణ యాగం నిర్వహించేందుకు హాజరవుతున్న 108 మంది రుత్వికులకు అవసరమైన ఆసనాలు, యాగాన్ని నిర్వహించేందుకు అవసరమైన సామాగ్రి ,పగోడాలు , బ్యారికేడ్ బందోబస్తు, ఎల్ఈడి స్క్రీన్లు ,పబ్లిక్ అడ్రస్ సిస్టం అన్నింటిని పరిశీలించారు. యాగం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం వరుణ యాగాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యాగం సోమవారం తెల్లవారుజామున ఉదయం 4 గంటలకు ప్రారంభమవుతుందని, సాయంత్రం 3 గంటల 20 నిమిషాలకు పూర్తి కానుందని చెప్పారు. వరుణ యాగం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు, మాత్రులు, ప్రజాప్రతినిధులు ,అధికారులు హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లతో పాటు, బందోబస్తు, అన్ని శాఖల ద్వారా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. వరుణ యాగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రజలు వరుణ యాగాన్ని వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ఏర్పాటు చేశామని, అంతేకాక విజయ విహార్ ఆవరణలోనే ప్రవచనాలు కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు .వరుణ యాగం ఏర్పాట్లను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాట్లపై అధికారులతో ఆరా తీయడమే కాకుండా, ప్రత్యక్షంగా ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలను చేశారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన పోలీస్ బందోబస్తు, భద్రత లను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలన్ని తీసుకోవాలని, పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం వరుణ యాగం సందర్భంగా విజయ విహార్ కు వచ్చే ప్రతి ఒక్కరికి ప్రవేశ పాసు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, మిగతా 2లో





## బహుపేట స్టేజి వద్ద కేసీఆర్ కు ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**యాదగిరిగుట్ట ఆగస్టు 9 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మీదుగా నల్లబెల్లి బయలుదేరిన మాజీ సీఎం కేసీఆర్ కి హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై దారి పొడవునా బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. యాదగిరిగుట్ట మండలం బాహుపేట స్టేజీ వద్ద కు చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు బీఆర్ఎస్ శ్రేణులు. బాహుపేట స్టేజి వద్ద చేరుకున్న కేసీఆర్ బిఆర్ఎస్ శ్రేణులకు అభివాదం తెలిపారు. బిఆర్ఎస్ శ్రేణుల కోలాహలం మధ్య పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి అక్కడి నుండి బయలుదేరి వెళ్లారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ డీసీసీబీ మాజీ చెర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



# వృదప్య పెన్షన్ల ఊసే లేదు.. ఎందుకు?

## ఏళ్లుగా ఆగిన కొత్త పెన్షన్లు - అర్హులకు అన్యాయం

**నాంపల్లి, ఆగస్టు 9 (జనంసాక్షి)** తెలంగాణ ప్రభుత్వం గర్వంగా చెప్పుకునే ఆసరా పథకమే ఇవాళ అనేక కుటుంబాలకు నిరాశ గా మారింది. వృద్ధాప్యంలో ఆసరాగా నిలుస్తామని ప్రారంభించిన ఈ పథకంలో గత 3 సంవత్సరాలుగా కొత్త దరఖాస్తులు స్వీకరించకపోవడం అత్యంత బాధాకరం.2014లో ప్రారంభమైన ఆసరా పథకం కింద ప్రస్తుతం 39.19 లక్షల మందికి పెన్షన్ అందుతోంది. వృద్ధులకు నెలకు ?2016, వికలాంగులకు ?4016 ఇస్తున్నారు. ఇది నిజంగానే గొప్ప నిర్ణయం. కానీ సమస్య ఏమిటంటే 2022 నుండి కొత్తగా 57 ఏళ్లు నిండిన వారు, వితంతువులు అయినవారు, కొత్త వికలాంగులు దరఖాస్తు చేసుకునే అవకాశమే లేదు.

### గ్రామాల్లో పరిస్థితి ఏమిటి?

కొడుకులు పట్టణాలకు వలస వెళ్లారు. ఒంటరిగా ఉన్న వృద్ధుడు రోజు కూలీ చేయలేని స్థితి. ఆ ?2016 కోసం ఆఫీస్ ల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా "సర్వర్ లేదు, కొత్తవి తీసుకోవడం లేదు" అనే సమాధానమే. ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోంది.ప్రభుత్వం చెప్పే కారణాలు ఆర్థిక భారం,లబ్ధిదారుల ధృవీకరణ ధృవీకరణ అవసరమే. కానీ 3 సంవత్సరాలు పడుతుందా? ఈలోగా ఎంతమంది వృద్ధులు అర్హత ఉండి కూడా పెన్షన్ లేకుండా మరణించారో లెక్క ఉందా?పెన్షన్ అంటే దానం కాదు. మిగతా 2లో



# గిరిజనుల కలలను సాకారం చేసింది కేసీఆర్

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 9 (జనంసాక్షి)** ఆదివాసీ గిరిజనుల దశాబ్దాల కలలను, ఆకాంక్షలను సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కే దక్కుతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. ఆదివాసీ గిరిజనుల దశాబ్దాల డిమాండ్లను నెరవేర్చేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. స్వయంపాలన, రిజర్వేషన్ల పెంపు, పోడు భూములకు పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేసి గిరిజనుల హక్కులను పరిరక్షించామని తెలిపారు. విధ్వంసపు దారుల నుంచి వికసిత తోవలకు.. మోడువారిన బతుకుల్లో మోదుగుపూల పరిమళాలు అనే విధంగా ఆదివాసీ గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందని పేర్కొన్నారు. "మా నాటే మా రాజ్.. మా తండాలో మా రాజ్యం" అనే ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేస్తూ అనేక గూడేలు, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు. అటవీ భూములపై గిరిజనులకు హక్కులు కల్పిస్తూ హక్కు పత్రాలను అందజేశామని పేర్కొన్నారు. ఆదివాసీ గిరిజనులు ఆత్మగౌరవం తో జీవించేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో గిరిజనుల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు 10 శాతం రిజర్వేషన్లను అమలు చేసి తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల కోసం సబ్-ప్లాన్‌ను పటిష్టంగా అమలు చేశామని, గిరిజన సహకార సంస్థ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించామని తెలిపారు. అటవీ ఉత్పత్తులకు 'గిరి'బ్రాండ్‌ను ప్రోత్సహిస్తూ వాటి విక్రయాలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించి గిరిజనుల ఆర్థికాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం తోడ్పాటు అందించిందని పేర్కొన్నారు. ఆదివాసీ గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వయంపాలన, ఆర్థికాభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషి చిరస్మరణీయమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు.



## బోనం ఎత్తిన అబ్బుగూడెం ఆడబిడ్డలు

### భక్తిశ్రద్ధలతో పెద్దమ్మతల్లికి ఆషాఢ బోనాలు సమర్పణ

**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 9 (జనం సాక్షి)**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో కొలువుదీరిన పెద్దమ్మతల్లికి ఆషాఢ బోనాలను మహిళలు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఆడబిడ్డలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను నెత్తిన పెట్టుకుని ఆలయానికి ఊరేగింపుగా తరలివచ్చారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.ఆలయానికి చేరుకున్న మహిళలు పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిని చాటుకున్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి కురం వెంకటి, కురం రాము, బత్తుల కన్నయ్య, రమాదేవితో పాటు పలువురు మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### కృష్ణ మహేష్ యువసేన అధ్యక్షుడిగా ఏనుగుదాటి కృష్ణంరాజు

### ఘనంగా మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

**చంద్రుగొండ, ఆగస్టు 09 (జనం సాక్షి):**

కృష్ణ మహేష్‌బాబు యువసేన ఆధ్వర్యంలో నటుడు మహేష్‌బాబు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగు శంకర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువసేన మండల అధ్యక్షుడిగా ఏనుగుదాటి కృష్ణంరాజు, ఉపాధ్యక్షుడిగా నారాపోగు రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా బడుగు నరేష్, సహాయ కార్యదర్శిగా సతీష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా దాసరి భాస్కర్, సంసాని దుర్గ, దినేష్ తదితరులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు బడుగు రాములు, అన్వర్, దాసరి రామారావు, శ్రవణ్, శ్రీనివాసరెడ్డి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజు వేడుకల్లో సేవానిరతి

### ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో ఉచిత అన్నదానం, మెగా రక్తదాన శిబిరం

### అభిమానం అంటే సంబరాలు కావు.. ఆపదలో అండగా నిలవడమే: దేవభక్తుని

**ఖమ్మం, (జనంసాక్షి):**



సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మిన్నంటాయి. అభిమానాన్ని కేవలం కేక్‌లు, బాణసంచా కేరింతలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సత్కార్యాలుగా మలచుకోవడమే నిజమైన కథానాయకత్వమని మహేష్‌బాబు అభిమానులు నిరూపించారు. ఖమ్మం జిల్లా సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమాన సంఘం అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు నేతృత్వంలో పేదలకు, ఆపన్నులకు అండగా నిలిచే లక్ష్యంతో మానవతా దృక్పథంతో కూడిన సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

#### మహా అన్నదానం

వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి విపరీతమైన స్పందన లభించింది. పేదలు, నిరుపేదలు, నిరాశ్రయులకు కడుపునిండా భోజనం అందించారు. సుమారు 1,000 మందికి పైగా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. అభిమాన కథానాయకుడి పుట్టినరోజున సామాజిక శ్రేయస్సుకు బాటలు వేసేలా ఇటువంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు.

#### ప్రభుత్వాసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం

ఖమ్మం ప్రధాన ప్రభుత్వాసుపత్రి ఆవరణలో జిల్లా, నగర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో 'మెగా రక్తదాన శిబిరం' కన్నులపండువగా జరిగింది. ఆపదలో ఉండి అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకక ఇబ్బంది పడే రోగుల ప్రాణాలు కాపాడేందుకు మహేష్ బాబు అభిమానులు, యువత పోటెత్తారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ అభిమానం అంటే కేవలం ఆర్భాటాలు, సంబరాలు చేసుకోవడమే కాదు.. ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికీ అండగా నిలవడమే నిజమైన అభిమానం. ఆ దిశగానే మా ప్రియతమ నటుడి పుట్టినరోజున ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు తోట రంగారావు, నగర అధ్యక్షులు మునగాల బాలు, జిల్లా కన్వీనర్ బాణాల లక్ష్మణ్, నగర కన్వీనర్ పులిపాటి సంపత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురుమూర్తి, నగర సహాయ కార్యదర్శి నల్లబెల్లి గౌతమ్, జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి ఏనుగు మహేష్, నగర ఉపాధ్యక్షులు బుర్రి మోహన్ రావు, రూరల్ మండల అధ్యక్షులు పెరుమాళ్ళపల్లి వీరబాబు, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు వడ్డూరి భార్గవ్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు మర్రి శివ, రఘునాథపాలెం మండల అధ్యక్షులు దుంపటి శ్రావణ్, ధర్మేంద్ర, రామన్నపేట అజీజ్, నరసింహారావు, మండల అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## వరుణ యాగానికి ఏర్పాట్లు పూర్తి

### సీఎం రేవంత్ రెడ్డి రాకతో భారీ భద్రత

పాస్ ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర దేవాదాయ కమిషనర్ హనుమంతరావు వరుణ యాగం ఏర్పాట్లను పరిశీలించారు.స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణారెడ్డి ,రెవెన్యూ ,పోలీస్ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు.కాగా వరుణయాగం సందర్భంగా వరుణ యాగం నిర్వహించే యాగశాల ప్రాంగణంలో మంత్రులు ,పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తిలకించేందుకు ఏర్పాట్లను చేయడం జరిగింది. అంతేకాక ఇక్కడ ఎల్ఈడీ స్క్రీన్లు సైతం ఏర్పాటు చేశారు. అలాగే విజయ్ విహార్ ప్రాంగణంలోని ముందువైపున ప్రవచనాలు వినిపించేందుకు ప్రవచనశాల ఏర్పాటు చేయగా, సాధారణ ప్రజల కోసం గ్యాలరీ, మీడియా గ్యాలరీలు ఏర్పాటు చేయడం జరిగింది. వరుణ యాగం నిర్వహించే క్రతువు మొత్తం తిలకించే విధంగా విజయ విహార్ ప్రాంగణం మొత్తం ఎల్ఈడీలతో అందరికీ అగుపించేలా జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది.

## వృదప్య పెన్షన్ల ఊసే లేదు.. ఎందుకు?

### ఏళ్లుగా ఆగిన కొత్త పెన్షన్లు - అర్హులకు అన్యాయం

అది ప్రభుత్వ బాధ్యత. రాజ్యాంగం కల్పించిన సామాజిక భద్రత. ఎన్నికల సమయంలో "అర్హులందరికీ పెన్షన్" అని హామీ ఇచ్చి, ఇప్పుడు మౌనంగా ఉండడం సరికాదు.

**వృద్ధుల డిమాండ్ ఏమిటి?**

**వెంటనే కొత్త దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించాలి**

**గ్రామ సభలు పెట్టి అర్హులను గుర్తించాలి**

పెండింగ్ దరఖాస్తులన్నింటికీ బకాయిలతో కలిపి పెన్షన్ ఇవ్వాలి వృద్ధాప్యం శాపం కాదు. ప్రభుత్వ నిర్లక్ష్యమే శాపం. "ఆసరా" పేరుకు తగ్గట్టు నిజంగా ఆసరా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. లేకుంటే ఈ 3 ఏళ్ల నిరీక్షణ "ఆక్రోశం" గా మారి ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీస్తుంది.ఇటీవల కాలంలో కొత్త పెన్షన్లు కు దరఖాస్తులు అడుగుతున్నారు అందులో కేవలం వితంతువులు, చేనేత,ఒంటరి మహిళలకు, వికలాంగులకు మాత్రమే దరఖాస్తు చేసుకోమని చెప్తున్నారు కానీ వృద్ధులు ఏమి పాపం చేశారు,వృద్యప పెన్షన్ల ఊసే లేదు ఎందుకు ?ముఖ్యమంత్రి,మంత్రులు, ఎమ్మెల్యే లు బారీ పోలీస్ బందోబస్తు మధ్య మీటింగ్ కి వచ్చి,శంకుస్థాపనలు చేసుకొని,బహిరంగ సభలు పెట్టీ ,ప్రతిపక్షాలను బూతు మాటలతో తిట్టి,తమ డబ్బా ,తామే కొట్టుకొని,తమ కార్యకర్తలతో జై లు,జేజేలు కొట్టించుకొని తమ సంకలు తామే గుద్దుకోవడం కాదు.ప్రజల్లోకి రండి,ప్రజా సమస్యలు తెలుసుకొని,ప్రజా సమస్యలు పరిష్కరించండి.లేకుంటే రాబోయే రోజుల్లో మిమ్మలిని ఇంటికి పరిమితం చేసే వారిలో మా వృద్ధులదే మొదటి చెయ్యి అని మరవొద్దు అంటున్నారు.

## నిరుపేద కుటుంబానికి దుద్దుకూరి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ చేయూత

**ఖమ్మం, (జనంసాక్షి) :**



వైరా నియోజకవర్గం, జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామంలో ఇటీవల కాళంగి నానయ్య మృతి చెందారు. నానయ్య కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో, ఆయన దశదిశకర్మ కార్యక్రమానికి దుద్దుకూరి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని ఆయన కుమారులు వెంకట నర్సయ్య, వెంకటేశ్వర్లు, రమేష్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్యా అరుణ, గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మినేని కృష్ణమూర్తి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య, మాజీ సర్పంచ్ బానోత్ నర్సింహారావు, మాజీ ఉప సర్పంచ్ కంచర్ల సూరిబాబు, వార్డు సభ్యులు చిలుకూరి శ్రీను, వేల్పుల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు జవ్వాది శ్రీను, భూక్యా నర్సింహారావు, మద్దిబోయిన నాగరాజు, మద్దిబోయిన మహేష్, భూక్యా గొప్య, బాధవత్ రమేష్, బోడ హరిబాబు, బోడ రమేష్, సేవ్య, ఖంద్య, కాసు, భీముడు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్థులు దుద్దుకూరి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్‌ను అభినందించారు.

## బీఎస్పీ నల్గొండ పార్లమెంట్ ఇంచార్జిగా నల్ల ప్రసాద్



**చింతపల్లి, ఆగస్టు 09(జనంసాక్షి)**

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నల్గొండ జిల్లా పార్లమెంట్ ఇంచార్జిగా నల్ల ప్రసాద్ ఎంఏ ను బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ నియమించారు.ఈ సందర్భంగా నల్ల ప్రసాద్ ఎంఏ మాట్లాడుతూ.. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ నాయకత్వంలో పార్టీని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణలో బహుజన వర్గాల హక్కులు, అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పనిచేస్తామని తెలిపారు.

బహుజన వర్గాలను ఐక్యం చేసి రాజకీయంగా చైతన్యవంతం చేయడంతో పాటు, బహుజన రాజ్యాధికార సాధనే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగుతామని నల్ల ప్రసాద్ స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో నల్గొండ పార్లమెంట్ ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ బీఎస్పీ బలోపేతానికి, బహుజన వర్గాల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నల్ల ప్రసాద్ పేర్కొన్నారు.

## సభ్యత్వ ధ్రువీకరణ ఆధారంగానే చేయూత పెన్షన్ అందించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకంలో చేనేత కార్మికుల పట్ల సమాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చేనేత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ యలగందుల సాయినేత ప్రభుత్వాన్ని కోరారు.కల్లు గీత కార్మికులకు వారి సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్నే అర్హతకు ప్రామాణికంగా గుర్తిస్తుండగా, చేనేత కార్మికులకు మాత్రం చేనేత, జౌళి శాఖ ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేయడం సమంజసం కాదని అన్నారు.చేనేత సహకార సంఘాల్లో సభ్యుల పూర్తి వివరాలు, సభ్యత్వం, వృత్తి సంబంధిత సమాచారం అధికారికంగా నమోదు చేయబడి ఉంటుందని, అలాంటి పరిస్థితిలో సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్ని అంగీకరించకుండా అదనంగా శాఖ ధ్రువీకరణ కోరడం వల్ల పేద చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అందువల్ల చేనేత సహకార సంఘ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్నే చెల్లుబాటు అయ్యే ఆధారంగా గుర్తించి, సహకార సంఘంలో సభ్యత్వం కలిగి 50 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన పేద చేనేత కార్మికులందరికీ చేయూత పెన్షన్ మంజూరు చేయాలని కోరారుఈ అంశంపై సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించి, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుని, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జై ఆదివాసి నినాదాలతో దద్దరిల్లిన చుంచుపల్లి



**○నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా చుంచుపల్లి మండల కేంద్రం అయిన చుంచుపల్లి తండాలో 32వ ప్రపంచ గిరిజన (ఆదివాసి) దినోత్సవ వేడుకలు**

**○గిరిజనులే ఈ దేశానికి మూలవాసులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**

**○గిరిజన తెగల సంస్కృతి సంప్రదాయాలకు ఎంతో చరిత్ర ఉంది. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్. మూడ్ గణేష్ నాయక్.**

**○గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం తీసుకువచ్చి 100 % ఏజెన్సీ ఉద్యోగాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలి. న్యాయవాది-బాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్**

**చుంచుపల్లి 9 ఆగస్టు జనంసాక్షి**

స్థానిక చుంచుపల్లి మండల కేంద్రమైన చుంచుపల్లి తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య మంగీలాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన 32వ ప్రపంచ గిరిజన (ఆదివాసి) దినోత్సవ వేడుకలను లంబాడి సంస్కృతి సంప్రదాయాలు ప్రతిభంభించేలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గిరిజనులు ఈ దేశపు మూలవాసులని ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా వారి సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.

అంతేకాకుండా బంజారా ఆదివాసి భవనులకు నిధులు మంజూరు, స్థల సేకరణ పూర్తయ్యాయని త్వరలో లంబాడి ఆదివాసులకు కమ్యూనిటీ భవనాలను అందుబాటులో తీసుకువస్తామని పేర్కొన్నారు.

అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన తెగల ఆదివాసి సంస్కృతి ఎంతో చరిత్ర ప్రత్యేకతను కలిగి ఉన్నాయని పేర్కొన్నారు.

వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు.

న్యాయవాది- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులు 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ అభివృద్ధి ఫలాలకు దూరంగా ఉన్నారని గిరిజన తండాలో గూడాలో విద్యా, వైద్యం, రోడ్డు, రవాణా, త్రాగునీరు సౌకర్యం అందక గిరిజనులు తీవ్రంగా నష్టపోతు అభివృద్ధికి దూరంగా ఉన్నారని ఏజెన్సీ ప్రాంత ఆయువు పట్టైనా ఊ.ఔనీ.3 నీ సుప్రీంకోర్టు కొట్టేయడం వల్ల ఏజెన్సీ ప్రాంత గిరిజనులు ఉద్యోగాలు రాక ఆరు సంవత్సరాల లో తీవ్రంగా నష్టపోయి ఏజెన్సీలో నిరుద్యోగం తాండవిస్తుందని షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమక చట్టం తీసుకువచ్చి 100% ఉద్యోగాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గిరిజన చట్టాలైన 1/70, పెసా, చట్టాలను పరిరక్షించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని . గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి అధికారిక భాషగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ నోటిఫికేషన్ లో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించాలని లేని పక్షంలో గిరిజన హక్కుల సాధన కోసం త్వరలోనే భవిష్యత్ కార్యచరణ ప్రకటించి భారీ ఉద్యమాలకు సిద్ధమవుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ వీరన్న నాయక్, కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూక్య జనార్ధన్ నాయక్, మాజీ సర్పంచ్లు కున్ సోతు రాంచందర్ నాయక్, బానోత్ గోవిందు, మాలోత్ రాజా, విద్యానగర్ వైస్ సర్పంచ్ వాసిరెడ్డి మురళి, కున్ సోతు ప్రసాద్, భూక్య సునీల్ నాయక్, భూక్య బాబు నాయక్, రవి , భూక్య హెమ్లా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోతు మోహన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గూగులోతు రాందాస్ నాయక్, బానోత్ నరేష్ నాయక్, రాజు నాయక్ లక్ష్మి, కౌసల్య, పూర్ణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ సర్కార్

## సమూల మార్పు కోసమే సుడిగాలిలా సిపిఐ ప్రజా చైతన్య యాత్రలు

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు




మధిర, ఆగస్టు 09 (జనంసాక్షి): కేంద్రంలోని మోదీ సర్కార్ నియంతృత్వ పోకడలు,రాష్ట్రంలో హామీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ పాలనపై సీపీఐ పోరుబాట పట్టింది.ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ,నిత్యావసరాల ధరలు,నిరుద్యోగ సమస్యలపై జనాన్ని చైతన్యపరిచేందుకు సీపీఐ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఆదివారం ఖమ్మం జిల్లా మధిర మండలంలో సుడిగాలిలా సాగింది.మండలంలో మల్లవరం,మధిర, మడుపల్లి గ్రామాల్లో సాగిన ఈ యాత్రకు జనం నుంచి భారీ స్పందన లభించింది.ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభల్లో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ఆయన విరుచుకుపడ్డారు.

**హామీల అమలులో కాంగ్రెస్ డొల్లతనం**

ఎన్నికల ముందు ఆకాశమే హద్దుగా హామీలిచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి రాగానే ప్రజలను దగా చేసిందని హేమంతరావు ధ్వజమెత్తారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగిలిన ప్రతి ఒక్క హామీని మూలన పడేసింది అన్నారు.అసంపూర్తి రుణమాఫీతో రైతుల నోట్లో మట్టి కొట్టింది అని మండిపడ్డారు.పంటల బీమా,రైతు బీమా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం, నిరుద్యోగ భృతి, వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల సాయం లాంటి హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు.వానాకాలం సాగు వేళ రసాయనిక ఎరువులు దొరక్క రైతులు తీవ్ర అల్లాడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎరువులు కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

**మోదీ సర్కార్ పై యువత ఉక్కుపిడికి**

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు,ఖాతాల్లో రూ.15 లక్షలు జమ, ఉపాధి కల్పన వంటి కీలక హామీలను పక్కనబెట్టి మత విద్వేషాలతో కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు.నీట్ కుంభకోణంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును చీకట్లో పడేసిందని,దీనికి నిరసనగా జంతర్ మంతర్ వేదికగా యువత సాగించిన పోరాటం మోదీ దిమ్మతిరిగేలా గట్టి షాక్ ఇచ్చిందని అన్నారు.

**ప్రజా ఉద్యమాలతోనే మార్పు**

దేశంలో త్వరితగతిన సామాజిక, రాజకీయ మార్పు రావాల్సిన అవసరం ఉందని, అందుకోసమే సీపీఐ నడుంబిగించిందని తెలిపారు.యాత్రలో భాగంగా మల్లవరం, మడుపల్లి గ్రామాల్లో అమరవీరులు ఊట్ల సాంబయ్య, మందడపు నాగేశ్వరరావు,మచ్చా హనుమంతరావు స్మారక స్థూపాల వద్ద నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రరాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు బెదవాడ రవిబాబు, ఎంఎ రహీం,ఏపూరి లతాదేవి,సిద్ధినేని కర్ణకుమార్,ఊట్ల కొండలరావు,బత్తినేని నీరజ,టికాల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు,సిపిఐ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# కల్లూరులో ఉత్సాహంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కల్లూరు ఆగస్టు9(జనం సాక్షి)**

కల్లూరు పట్టణంలోనిఅంబేద్కర్ సెంటర్ వద్ద జాతీయయువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసిం హారావు, ముఖ్యఅతిథి కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ , సంతాన వేణుగోపాల స్వామి ఆలయం చైర్మన్ ధారా రంగ,ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూయువత దేశానికి, సమాజానికి వెన్నెముక అని అన్నారు. నేటి యువతకు విద్యతో పాటు సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని అన్నారు.ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకొని వాటి పరిష్కారం కోసం ముందుకు రావాలని, సమాజ అభివృద్ధిలో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. యువజన కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసి, పెద్ద సంఖ్యలో యువతను ప్రజాసేవ వైపు తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు.యువతలో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, పట్టణ కమిటీ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, షేక్ బాజీ, ఎస్కే తురాబ్ఆలీ , ఎస్కే రహమత్, షేక్ బాజీ బాయ్, యాస శ్రీకాంత్, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, బొల్లం శంకర్ గౌడ్, బొల్లం ఉపేందర్ గౌడ్, ఖమ్మం పాటి వీరస్వామి బొప్పన శ్రీనాథ్ ,పెద్ద బోయిన రామ నర సింహారావు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు బీరవెల్లి మాధవ్, ఉబ్బన రాంబాబు, పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు

**మర్రిగూడ, ఆగస్టు 9 (జనం సాక్షి)**

మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి కోమటిరెడ్డి లక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందజేత



**సూర్యాపేట (జనంసాక్షి):**

ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకావద్దని ఆర్థిక సహాయంను అందజేసినట్లు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి శ్రీకాకోళపు చలపతిరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయి సదన్ అపార్ట్మెంట్ లో ముగ్గురు పేద ఆర్యవైశ్య విద్యార్థుల ఉన్నత చదువులకు శ్రీవాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి శ్రీకాకోళపు చలపతిరావు సులోచన దంపతులు రూ.30వేలు ఆర్థిక సహాయం అందించి మాట్లాడారు. పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామని తెలిపారు. కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేలా విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న బుస్సా జ్ఞానసాయికి రూ.15వేలు, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వీర్లపాటి జయశ్రీకి రూ.10వేలు, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రాచూరి సహస్రకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకోళ్లపు రాఘవేంద్ర భవాని, సింగిరికొండ సుకుమార్, శ్రీవాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, వెంకటరమణ, విద్యార్థుల కుటుంబ సభ్యులు బుస్సా వీరకుమార్, రాచూరి పూర్ణచందర్, వీర్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

**చింతలపాలెం(జనంసాక్షి)**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శ్రీలేఖ హాస్పిటల్ కోదాడ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య నిపుణులు డాక్టర్ రోహిత్ మిసా, స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీలేఖ కూరపాటి 150 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై వైద్య సలహాలు అందించారు. మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ మిసా మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతా ల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు.

# మల్లెలమడుగులో విషజ్వరాల కలకలం

### డెంగ్యూ, మలేరియా నివారణకు వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

### సీపీఎం. గ్రామ శాఖ కార్యదర్శి దండి రాములు..

**అశ్వాపురం ఆగస్టు 9 (జనంసాక్షి):**

మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది వెంటనే స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని సీపీఎం మల్లెలమడుగు గ్రామ శాఖ కార్యదర్శి, వార్డు సభ్యుడు దండి రాములు డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన తూము చిన్న రాఘవులు, గొడుగు లక్ష్మి, స్వర్గం భారతమ్మలకు డెంగ్యూ, మలేరియా జ్వరాలు సోకడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో అనేకమంది జ్వరాలతో మంచం పట్టి ఉన్నారని, గ్రామంలో దోమల సంఖ్య పెరుగుతున్నప్పటికీ పారిశుద్ధ్య చర్యలు, డ్రైనేజీ శుభ్రత, దోమల మందు పిచికారీ వంటి పనులు సక్రమంగా జరగడం లేదని ఆరోపించారు. గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శి వెంటనే స్పందించి దోమల మందు పిచికారీ చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, డ్రైనేజీలు శుభ్రం చేసి పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలని కోరారు. అలాగే వైద్య సిబ్బంది గ్రామంలో జ్వర సర్వే నిర్వహించి, అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో చాలాచోట్ల వీధిలైట్లు పోయాయని వాటిని తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది తక్కువగా ఉండడంతో శానిటేషన్ పనులు మందకోడిగా సాగుతున్నాయని అవసరమైతే బయట వారితో శానిటేషన్ పనులు ముమ్మరంగా చేయించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. గ్రామపంచాయతీ ఇకనైనా మొద్దు నిద్ర వీడి శానిటేషన్ పనులు వెంటనే గ్రామమంతా ముమ్మరంగా చేయించాలని విషజ్వరాలతో ప్రజల ప్రాణాలు పోకముందే మేల్కొని శానిటేషన్ పనులు ముమ్మరంగా చేపట్టాలని గట్టిగా డిమాండ్ చేశారు. మండల వైద్యాధికారులు, ఎంపీడీవో, జిల్లా అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి మల్లెలమడుగులో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని దండి రాములు కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.





## దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన కోడి అమరేందర్ యాదవ్.

**అశ్వాపురం ఆగస్టు 9 (జనంసాక్షి):**

మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో ఇటీవల మృతి చెందిన మందా రాములు సతీమణి ముత్తమ్మ దశదిన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ హాజరై నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించి ఆర్థిక సహాయం చేశారు. అలాగే కోడి గంగన్న కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు త్రిపురాల చంటి, సీపీఎం నాయకులు బొమ్మరాతి రామయ్య, సీపీఐ నాయకులు దంతాల జగదీష్, బొల్లం ఐలయ్య, కాశబోయిన నరేష్, కదారి వేణు, ఇసంపల్లి పున్నారావు, యువజన నాయకులు మంగళగిరి రామకృష్ణ, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దీనిని కాస్త "శుభ్రపరచండి మహాప్రభో "..!

- ○బురద మయంగా రైల్వే అండర్ బ్రిడ్జి
- ○పట్టించుకోని రైల్వే ఇంజనీరింగ్ అధికారులు
- ○మురుగునీరు బురదతో డ్రైనేజీ అస్తవ్యస్తం
- ○వేడుకుంటున్న "ఆరు గ్రామాల ప్రజలు- రైతులు"

**బోనకల్ ,ఆగస్టు 09 (జనం సాక్షి):**

బోనకల్ మండల కేంద్రంలో గల బోనకల్ నుండి ఆళ్లపాడు వెళ్లే రోడ్డు కు గల రైల్వే అండర్ బ్రిడ్జి బురదమయంగా మారి మురుగునీరు నిల్వ ఉండి చెత్తాచెదారం పేరుకుపోయి బోనకల్ ,ఆళ్లపాడు, కలకోట, రాయన్నపేట మోటమర్రి, గోవిందాపురం ఏ తదితర గ్రామాల ప్రజలకు రైతులకు చాలా ఇబ్బందికరంగా మారింది. పైన పేర్కొన్న గ్రామాల ప్రజలు బోనకల్ మండల కేంద్రానికి అదే విధంగా జిల్లా కేంద్రమైన ఖమ్మం కు ఇదే రహదారి గుండా నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. ఇందులో నిర్మించిన స్పీడ్ బ్రేకర్లు కూడా అత్యంత ప్రమాదకరంగా మారి పలు ద్విచక్ర వాహనాలు రాత్రి వేళల్లో కింద పడుతున్నాయి. అలాగే మురుగునీరు చింది వాహనాల మీద ప్రయాణించే వారిపై అలాగే నడుచుకుంటూ వెళుతున్న రైతులపై పడుతున్నాయి. అసలు దీని నిర్వహణ ఎవరు చూడాలని సందేహం పలువురు లో వ్యక్తం అవుతుంది. వాస్తవంగా దీని నిర్వహణ బాధ్యతలు చూడవలసిన రైల్వే ఇంజనీరింగ్ అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు అని పలువురు వాపోతున్నారు. కానీ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్ అండ్ బి శాఖ గానీ పంచాయతీరాజ్ శాఖ గానీ లేదా వారు రైల్వే శాఖ అధికారులను సమన్వయం చేసుకొని దీనిని శుభ్రపరచాలని పలు గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు రైల్వే అండర్ బ్రిడ్జి గురించి రైల్వే అధికారులకు అదే విధంగా మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి దీనికి పరిష్కారం చూపాలని పలువురు రైతులు ప్రజలు వేడుకుంటున్నారు.






### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలుగు

## ఎల్లయ్య మృతి పార్టీకి తీరని లోటు..

కనగల్లు, ఆగస్టు 9 (జనం సాక్షి)





కనగల్ గ్రామ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగొండమార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెలుగు ఎల్లయ్య మృతి పార్టీకి తీరని లోటని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం కనగల్ గ్రామంలో తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. మృతి చెందిన వార్తను కుటుంబ సభ్యు లు శ్రీనివాస్ గౌడ్ కు చేరవేయగా శనివారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట కనగల్ గ్రామ సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్, పర్వతగిరి మాజీ సర్పంచ్ నెల గంధరాశి ముత్తయ్య, వార్డు సభ్యులు పందుల రాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా మన్నెంరంజిత్ జన్మదిన వేడుకలు

**హాలియా జనం సాక్షి ఆగస్టు 9**



హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో పేదల పెన్నిధి, సేవా తత్పరుడు, బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ మన్నెం రంజిత్ యాదవ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం హాలియా సెంటర్‌లో కేక్ కట్ చేసి ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీ చలమల వెంకట్ రెడ్డి గారు, కౌన్సిలర్ శ్రీ చెన్ను వెంకట్ నారాయణరెడ్డి గారు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీ జూలకంటి చంద్రశేఖర్ రెడ్డి గారు, గురు స్వామి మురళి అయ్యగారు, మన్నెం రంజిత్ యువసేన అధ్యక్షుడు కుంటిగొర్ల రాజశేఖర్, బైరు యాదగిరి గౌడ్ గారు, మెండె అనిల్ కుమార్ యాదవ్, పిట్టల సైదులు, బోడ్డుపల్లి సైదులు, రవి చౌదరి, కంసాని సతీష్ యాదవ్, బొడ్డు రాజు, తరి నాగయ్య, ప్రవీణ్, బిరుదు రాజు సాయి రాజ్, నరేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మన్నెం రంజిత్ యాదవ్ గారు సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...

# ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్**

**బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి**

**హాలియా జనం సాక్షి ఆగస్టు 9**

బంజారా సంప్రదాయ తీజ్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారు పాండురంగారెడ్డి వేడుకల్లో పాల్గొని గిరిజలకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గిరిజన సంక్షేమ కోసం అనేక పథకాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని పేర్కొన్నారు గిరిజన సాంప్రదాయ దుస్తుల ధరించి వేడుకల్లో పాల్గొన్నారు సాంప్రదాయ నృత్యాలు, పాటలతో సందడిగా సాగిన వేడుకల్లో బంజారా మహిళలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు,వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రెక్కల ఇంద్రసేనారెడ్డి, జటావత్ రవి నాయక్, వడ్డే సతీష్ రెడ్డి, కడ మంచి శ్రీను, సురభి రాంబాబు, ఉర్లగొండ వెంకటయ్య, చిట్టిపూలు శ్రీనివాస్, కారంపూడి రాజు, నడ్డి బాలరాజు, చేగొండి కృష్ణ, కూరాకుల రవి, పగడోజు సైదాచారి, పేరుమల రాంబాబు, లకుమాల మధు, లకుమాల లింగయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



# దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

## యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పోతు భాస్కర్,డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య సూచనల మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ స్థాపించిన యువజన కాంగ్రెస్ ద్వారా ఎంతో మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థాయిలో, పార్టీలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు.యువజన కాంగ్రెస్‌లో పదవులు పొందిన నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు.స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేలా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తమ వంతు కృషి చేయాలని కోరారు.రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భవిష్యత్‌లో ఎమ్మెల్యేగా చూడాలనే లక్ష్యంతో పనిచేయాలని పేర్కొన్నారు.యువతకు కాంగ్రెస్‌లో సముచిత ప్రాధాన్యం లభిస్తుందన్నారు. యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐలో పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు.దివంగత నేత రాంరెడ్డి దామోదర్‌రెడ్డి యువ నాయకులకు సముచిత స్థానం కల్పించారని గుర్తు చేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నాగుల వాసు,బానోత్ సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి చింతమల్ల రమేష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు అక్కేనపల్లి జానయ్య, నరేందర్ నాయుడు, సాయి నేత, గుణగంటి సైదులు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పిసిసి మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి దివ్య,కరిముల్లా బేగ్ జావేద్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పఠాన్ సమీర్, మల్లెపాక అనిల్, నరేష్ నాయుడు, శివ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు ఖమ్మంపాటి మధు, బొప్పాని అనిల్, శివమణి, సుధీర్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలి

## విద్యుత్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా:మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




**రామన్నపేట, ఆగస్టు 9 (జనంసాక్షి):**

వ్యవసాయ రంగానికి కోతలు లేని నిరంతర విద్యుత్ అందించాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రామన్నపేట మండల కేంద్రంలో ఆదివారం సబ్ స్టేషన్ ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ రైతులకు ఇవ్వాల్సిన త్రీఫేస్ కరెంటు 24 గంటలు కాకుండా 10 గంటలు ఇస్తూ రైతులను చాలా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. లో వోల్టేజ్ సమస్యలతో స్టార్టర్లు, మోటార్లు కాలిపోవడం జరుగుతుందని దీనితో రైతులు తీవ్ర నష్టం ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల బాధలను అర్థం చేసుకొని నాణ్యమైన విద్యుత్తును అందించి రైతులకు సరిపడా త్రీఫేస్ కరెంటు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బందెల రాములు పోషబోయిన మల్లేశం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్ మాజీ ఎంపీటీసీలు సర్పంచులు రేఖ యాదయ్య, పున్న వెంకటేశం, ఎండి అమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, కూనూరు ముత్తయ్య, కోళ్ల కిషన్, ఆవుల నరేందర్, చిన్నపాక శ్రీనివాస్, బొడ్డు అల్లయ్య, చొప్పరి నరసింహ, తాళ్ల క్రాంతి కుమార్, బండ శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ల అశోక్, గంగుల రాఘవరెడ్డి, నక్క నరేందర్, బుర్ర శ్రీశైలం, ఎండి అజాజ్ ఖాన్, ఆవుల శ్రీధర్, బొడ్డుపల్లి రాజు, గర్దాస్ కరుణాకర్, వంగాల యాదయ్య, జెల్ల శ్రీను, కందగట్ల శ్రీను, మామిళ్ళ కుమార్, మామిడి పద్మా రెడ్డి, మేడి కృష్ణ, కూనూరు ఆంజనేయులు, అంతటి మల్లేశం, కల్లూరి నరేష్, సురేష్, గోవు రమేష్, గణేష్, కొమ్మగోని రమేష్, శ్రీకాంత్, సంగిశెట్టి శివాజీ, ఎండి ఆరిఫ్, బిక్షం, ఐలయ్య, పాపయ్య, అంజయ్య, యాదయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల్లో 'రొటేషన్' ఎక్కడ?



- కొత్త సంఘాల ఊసే లేదు.. వడ్డీలేని రుణాలు కొందరికేనా?
- మూడు సంవత్సరాల పదవీకాలం.. 18 ఏళ్లుగా ఒకే అధ్యక్షురాలు ఎలా?
- మహిళా సాధికారత పేరుతో రాజకీయ సాధికారతకు పెద్దపీట వేస్తున్నారంటూ సర్పంచుల ఆగ్రహం



**మర్రిగూడ, ఆగస్టు 9 (జనంసాక్షి)**
మహిళా సాధికారత కోసం ఏర్పాటు చేసిన మహిళా సంఘాల నిర్వహణ తీరుపై మర్రిగూడ మండల సమీక్ష సమావేశంలో సర్పంచులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త మహిళా సంఘాల ఏర్పాటు, సభ్యత్వం, వడ్డీలేని రుణాల పంపిణీ, సంఘాల నాయకత్వంలో రొటేషన్ వంటి అంశాలపై అధికారులను నిలదీశారు. సంఘాల వ్యవహారం కొందరి చేతుల్లోనే పరిమితమవుతోందని, అర్హులైన పేద మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం లేదన్న ఆరోపణలు చేశారు. మర్రిగూడ మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సమీక్ష సమావేశంలో వివిధ శాఖల పనితీరుపై చర్చ జరుగుతుండగా మహిళా సంఘాల అంశం ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు అధికారులను ప్రశ్నిస్తూ, మహిళా సంఘాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేశారు.

**కొత్త సంఘాల ఏర్పాటు ఏదీ?**
గ్రామాల్లో కొత్తగా మహిళా సంఘాలను ఏర్పాటు చేయకుండా పాత సంఘాలకే పరిమితం చేయడం వల్ల అనేక మంది పేద మహిళలు ప్రభుత్వ పథకా లకు దూరమవుతున్నారని సర్పంచులు ఆరోపిం చారు. గ్రామాల్లో అర్హత ఉన్న ప్రతి మహిళకు సంఘాల్లో సభ్యత్వం కల్పించేలా స్పష్టమైన విధానం అమలు చేయాలని కోరారు. కొత్తగా మహిళా సంఘాల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న మహిళలకు కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారన్న ఆరోపణలు కూడా సమావేశంలో వినిపించాయి. మహిళా సంఘాలు కొంతమంది వ్యక్తుల ఆధీనంలో ఉండే వ్యవస్థగా మారకుండా, గ్రామంలోని అర్హులైన మహిళలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని సర్పంచులు సూచించారు.

**వడ్డీలేని రుణాలు కొందరికేనా?**
వడ్డీలేని రుణాల పంపిణీలో పారదర్శకతపై కూడా సర్పంచులు అధికారులను ప్రశ్నించారు. అర్హులైన మహిళలందరికీ రుణాలపై సమాచారం అందకుండా కొంతమందికే ప్రయోజనం చేకూరుతోందన్న ఆరోపణలు చేశారు.
రుణాలకు ఎవరు అర్హులు? దరఖాస్తు విధానం ఏమిటి? లబ్ధిదారుల ఎంపిక ఎలా జరుగుతుంది? అనే విషయాలను గ్రామస్థాయిలో మహిళలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాచారం అందకపోవడంతో నిజంగా అవసరం ఉన్న పేద మహిళలు ప్రభుత్వ రుణాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
వడ్డీలేని రుణాల లబ్ధిదారుల ఎంపిక, రుణాల పంపిణీ వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని, అర్హులందరికీ సమాన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

**మూడు సంవత్సరాల పదవీకాలం.. 18 ఏళ్లుగా ఒకే అధ్యక్షురాలు ఎలా?**
మహిళా సంఘాల వ్యవహారంలో అత్యంత తీవ్రంగా చర్చకు వచ్చిన అంశం సంఘం అధ్యక్షురాలి పదవీకాలం. యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.
సంఘం బైలా ప్రకారం అధ్యక్షురాలి పదవీకాలం మూడు సంవత్సరాలు మాత్రమే ఉండాల్సి ఉండగా, ఒకే మహిళ దాదాపు 18 సంవత్సరాలుగా అధ్యక్షురాలిగా కొనసాగడం ఎలా సాధ్యమైందని ఆయన ప్రశ్నించారు. మూడు సంవత్సరాల పదవీకాలం పూర్తయిన తర్వాత రొటేషన్ విధానం ద్వారా ఇతర మహిళలకు నాయకత్వ అవకాశం కల్పించాల్సి ఉండగా, ఇంతకాలం ఒకే వ్యక్తి పదవిలో కొనసాగడంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.
ఈ అంశంపై ఏపీఎం వెంకటేశ్వర్లును ప్రశ్నిస్తూ, రొటేషన్ విధానం ఎందుకు అమలు కాలేదో వివరించాలని సర్పంచ్ కోరారు.
"మూడు సంవత్సరాల పదవీకాలం ఉన్నప్పుడు ఒకే వ్యక్తి దాదాపు 18 ఏళ్లుగా ఎలా కొనసాగుతున్నారు? కొత్త మహిళలకు నాయకత్వ అవకాశం ఎప్పుడు వస్తుంది? రొటేషన్ నిబంధనలను ఎందుకు అమలు చేయడం లేదు?" అంటూ ఆయన అధికారులను నిలదీశారు.

**కొత్త మహిళలకు నాయకత్వ అవకాశం ఎప్పుడు?**
మహిళా సాధికారత పేరుతో ఏర్పాటు చేసిన సంఘాల్లో నాయకత్వ అవకాశాలు కొద్దిమందికే పరిమితం అయితే గ్రామీణ మహిళల్లో నాయకత్వ లక్షణాలు ఎలా పెరుగుతాయని సర్పంచులు ప్రశ్నించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిబంధనల ప్రకారం నాయకత్వంలో మార్పులు చేపట్టి కొత్త మహిళలకు అవకాశం కల్పించాలని కోరారు. దీని ద్వారా గ్రామస్థాయిలో కొత్త నాయకత్వం ఎదగడంతో పాటు మహిళా సంఘాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.

**మహిళా సాధికారతా.. రాజకీయ సాధికారతా?**
మహిళా సంఘాల పేరుతో కొంతమందికే ప్రాధాన్యత లభిస్తే అది మహిళా సాధికారత కాకుండా రాజకీయ సాధికారతగా మారే ప్రమాదం ఉందని సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.
మహిళలకు ఆర్థిక స్వావలంబన, సామాజిక గౌరవం, నాయకత్వ అవకాశాలు కల్పించాల్సిన వ్యవస్థలో ఒకే వ్యక్తి లేదా ఒకే వర్గానికి దీర్ఘకాలం ప్రాధాన్యత లభిస్తే మిగతా మహిళలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. సంఘాల నాయకత్వం, సభ్యత్వం, రుణాల పంపిణీ తదితర అంశాల్లో వివక్షకు తావులేకుండా అధికారులు వ్యవహరించాలని కోరారు. ఎవరికైనా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారన్న ఆరోపణలు ఉంటే వాటిపై ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.

**రికార్డులను పరిశీలించాలి**
మహిళా సంఘాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సంఘాల ఏర్పాటు తేదీలు, సభ్యుల వివరాలు, నాయకత్వ పదవుల కాలపరిమితి, రొటేషన్ అమలు, కొత్త సంఘాల ఏర్పాటు, రుణాల పంపిణీ తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను ఉన్నతాధికారులు పరిశీలించాలని సర్పంచులు కోరారు.
ప్రత్యేకంగా మూడు సంవత్సరాల పదవీకాలం ఉన్నప్పటికీ 18 ఏళ్లుగా ఒకే అధ్యక్షురాలు కొనసాగుతున్న అంశంపై రికార్డుల ఆధారంగా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**సంఘాల బలోపేతమే అసలు లక్ష్యం**
మహిళా సంఘాలు కేవలం రుణాలు అందించే వ్యవస్థగా కాకుండా గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి, నాయకత్వ అవకాశాలు కల్పించే వేదికగా పనిచేయాలని సర్పంచులు సూచించారు. అర్హులైన ప్రతి మహిళకు సమాన అవకాశాలు కల్పించడం, కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం, సభ్యత్వాన్ని విస్తరించడం, రుణాల పంపిణీలో పారదర్శకత తీసుకురావడం, నిబంధనల ప్రకారం నాయకత్వంలో రొటేషన్ అమలు చేయడం ద్వారా మాత్రమే మహిళా సంఘాల అసలు లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల్లో మూడు సంవత్సరాల పదవీకాలం, రొటేషన్ నిబంధనలను అమలు చేస్తారా? 18 ఏళ్లుగా ఒకే అధ్యక్షురాలు కొనసాగడంపై అధికారులు వివరణ ఇస్తారా? కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తారా? వడ్డీలేని రుణాల పంపిణీలో పారదర్శకత తీసుకొస్తారా? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.

## రక్తదానంలో రికార్డు.. 19 సార్లు రక్తదానం చేసిన యువ ఉపాధ్యాయుడు

### రక్తదానం.. మహాదానం అంటూ ఆదర్శంగా నిలుస్తున్న యువ సేవ మూర్తి



**చందంపేట, ఆగష్టు 09 (జనంసాక్షి)**
రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ఓ యువ ఉపాధ్యాయుడు ఆదర్శంగా నిలుస్తున్నారు. దేవరకొండ పట్టణంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మూడవత్ టిక్య నాయక్ కుమారుడు ముడావత్ నవీన్ నాయక్ ఇప్పటివరకు ఏకంగా 19 సార్లు రక్తదానం చేసి పలువురి ప్రాణాలను కాపాడేందుకు తన వంతు సహకారం అందించారు. రక్తం అవసరమైన సమయంలో స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా సేవా స్ఫూర్తిని చాటుతున్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు సమాజ సేవలోనూ ముందుండటం ద్వారా యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన సూచిస్తున్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న వారికి రక్తదాతలు ఎంతో విలువైన సహాయం అందిస్తారని పేర్కొన్నారు. 19 సార్లు రక్తదానం చేసిన యువ ఉపాధ్యాయుడి సేవా స్ఫూర్తిని పలువురు అభినందిస్తూ, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని రక్తదానానికి ముందుకు రావాలని కోరుతున్నారు.











## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

- గుంతల తండా-సర్కిల్ తండాల మధ్య విషాద ఘటన
- బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు..
- దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**చందంపేట, ఆగస్టు 09(జనం సాక్షి)**
ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన చందంపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పొగిళ్ల గ్రామానికి చెందిన వాయిలపల్లి వజ్రమ్మ భర్త ఈద్దయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన చిన్న కుమారుడు శ్రీను (38) ఆదివారం ఉదయం తన సొంత పనిమీద మల్లెపల్లికి వెళ్లి, అనంతరం తన పల్సర్ ద్విచక్ర వాహనం నంబర్ టీఎస్ 05 ఎఫ్ఎఫ్ 6232పై తిరిగి ఇంటికి బయలుదేరాడు. గుంతల తండా, సర్కిల్ తండాల మధ్య ఉన్న తెల్ల పలుగు గుట్ట వద్దకు సుమారు ఉదయం 11.15 గంటల సమయంలో శ్రీను చేరుకున్నాడు. అదే సమయంలో పాత కంబాలపల్లి నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు నంబర్ టీఎస్ 05 జెడ్ 0170ను నడుపుతున్న డ్రైవర్ ఎండీ ఆలం బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ శ్రీను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో ద్విచక్ర వాహనం కూడా పూర్తిగా దెబ్బతిన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనను బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులు ప్రత్యక్షంగా చూసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందంపేట ఎస్ఐ లోకేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం తదితర అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు.



# నారగుట్టపై క్రషర్ వద్దు!

**పర్యావరణం, ప్రజారోగ్యానికి ముప్పు తప్పదు.. ఎమ్మెల్యేకు గ్రామాల ప్రజల వినతి**

**సమస్యను పరిశీలించి అధికారులతో మాట్లాడుతూ: కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

**భువనగిరి, ఆగస్టు 9 (జనం సాక్షి)**
నారగుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న క్రషర్‌కు ఇచ్చిన అనుమతిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ తుక్కాపురం, గౌస్‌నగర్, ఎర్రంబెల్లి, నమాత్‌పల్లి గ్రామాల ప్రజలు, నాయకులు జేఏసీ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఆదివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ పుట్ట వీరేష్‌యాదవ్, కో-కన్వీనర్ ఎల్లంల వెంకటేష్‌యాదవ్ మాట్లాడుతూ నారగుట్టపై క్రషర్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో పర్యావరణ కాలుష్యం, దుమ్ము, శబ్ద కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.క్రషర్ కార్యకలాపాల కారణంగా పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ భూములు దెబ్బతినడంతో పాటు పశువుల ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న గ్రామాల ప్రజలకు క్రషర్ మరో సమస్యగా మారుతుందని పేర్కొన్నారు.ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని నారగుట్టపై క్రషర్‌కు ఇచ్చిన అనుమతిని రద్దు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని వారు కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి సమస్యను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య యాదవ్, జేఏసీ కో-కన్వీనర్లు ఎల్లంల వెంకటేష్‌యాదవ్, జనగాం సత్తయ్య, పెద్దిటి కొండల్‌రెడ్డి, పాక జహంగీర్, గుండెబోయిన దానయ్య, గడ్డల నరేష్‌యాదవ్, నల్లమాస రవిగౌడ్, మర్రి సోమిరెడ్డి, రత్నపురం శ్రీను, ముంతా సతీష్‌యాదవ్, రాసాల వెంకటేష్‌యాదవ్, కాసాని వెంకటేష్, వల్లపు లింగస్వామి యాదవ్, పడమటి జంగారెడ్డి, రత్నపురం సురేందర్, సిరికొండ శ్రీకాంత్, గొర్ల శ్రీను, పాశం ప్రసాద్, వల్లపు పర్వతాలు, జక్కుల సత్తయ్య, గజ్జి పరమేష్‌యాదవ్, నల్లమాస సాయిరాం గౌడ్, గడగొట్ల వెంకటేష్, పిట్టల కిరణ్, రాచకొండ ప్రకాష్, ఏదునూరి సాయికుమార్, గడసందుల వర్ధన్, వల్లపు నిఖిల్, వల్లపు మని, గుంటి చింటూ, రసాల శివ, రాసాల మని, గుండెబోయిన సంపత్, గోపగాని ప్రశాంత్, కళ్లెం దావీద్, కళ్లెం ఏసు తదితరులు పాల్గొన్నారు.



## రైతు బీమా ను కొనసాగించాలి

**బాషిపాక రాములు**

**నాంపల్లి, ఆగస్టు 09,(జనంసాక్షి)**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 2018 లో రైతు బీమా పథకాన్ని ప్రారంభించి కుటుంబంలో రైతు అనివార్య కారణాల వల్ల రైతు చనిపోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించేవారు. ఇప్పటివరకు 2018 నుండి 2024 వరకు 1 కోటి 30 లక్షల కుటుంబాలకు గాను 6680 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించి రైతులకు అండగా నిలిచారు. అయితే రైతు బీమా పథకానికి ఈనెల ఆగస్టు 14న గడువు ముగుస్తుండడంతో బీమా ప్రీమియం 1400 కోట్ల బకాయిలు ఎల్ఐసి వారికి చెల్లించకుండా ఈ పథకాన్ని రద్దు చేయాలని కుట్రలు చేస్తుంది. అలాగే నూతనంగా రైతు బీమా దరఖాస్తులు తీసుకోకుండా బందు చేసింది. ఇదే జరిగితే రైతు బీమా పథకం రద్దు అయినట్లే అని ఇక నుండి రైతు మరణిస్తే 5 లక్షల రూపాయలు రానట్లే అని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం చేస్తున్నాము. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతు దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

## రైతుబజార్‌లో నూతన ఎల్లమ్మ ఆలయం ప్రారంభం

**బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

**భువనగిరి, ఆగస్టు 9 (జనంసాక్షి)**
బోనాల పండుగను పురస్కరించుకుని భువనగిరి పట్టణంలోని రైతుబజార్‌లో నూతనంగా నిర్మించిన ఆలయాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆలయంలో కొలువైన ఎల్లమ్మ, మైసమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై నిర్వాహకులతో మాట్లాడారు. బోనాల పండుగ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, రైతుబజార్ అధ్యక్షుడు యాట నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతుబజార్ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





### కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్

# వెన్నుముక

**యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వరుణ్ గౌడ్**

**వలిగొండ, ఆగస్టు 9 (జనంసాక్షి)**
యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వలిగొండ పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వరుణ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నెముక లాంటిది నిత్యం ప్రజా సమస్యల పోరాటానికై ప్రజా సమస్యల పరిష్కారానికై సామాన్యుని గొంతుకగా తన పాత్రను క్రియాశీలకంగా పోషించే సమస్త యువజన కాంగ్రెస్ అని తెలిపారు. ప్రధాన లక్ష్యం దేశంలోని యువతకు రాజకీయ వేదికను కల్పించడం, వారి హక్కుల కోసం పోరాడడం ,ప్రజాస్వామ్య విలువలను కాపాడడం.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

**మౌలిక వసతులు కల్పించి పేదలకు ఇళ్ల అందజేత**

**560 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ**

**కోదాడ( జనంసాక్షి):**
పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. పట్టణంలోని బాలాజీనగర్‌లో నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు స్వయంగా పట్టాలను పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మించినప్పటికీ మౌలిక వసతులు లేకపోవడంతో నిరుపయోగంగా మారాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి విద్యుత్, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించి పేదలకు ఇళ్లను అందజేస్తోందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో.మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో సంతోష్ కిరణ్ ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు

**సూర్యాపేట(జనంసాక్షి):**
కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని కౌన్సిలర్లు తన్వీర్ హుస్సేన్, బానోత్ సైదులు సూచించారు.ఆదివారం జిల్లా కేంద్రంలో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ శంకర కంటి హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా కంటి సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు.చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన అనారోగ్యాన్ని నివారించవచ్చని తెలిపారు.ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 220 మందికి కంటి పరీక్షలు చేయగా 42 మందికి ఆపరేషన్లు అవసరం ఉందని, వారిని నేడు ఉదయం హైదరాబాదుకు తీసుకెళ్లి ఆపరేషన్ చేపిస్తామని అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రంగి కాళిదాసు తెలిపారు.ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మండడి రమాదేవి, డాక్టర్స్ నుమాన్, అనిల్, అక్షర ఫౌండేషన్ సభ్యులు బత్తుల దామోదర్ రెడ్డి, నరాల తిరుమలరెడ్డి, షేక్ నజీర్ పాషా, గడ్డం వీరబాబు, క్యాంపు ఇంచార్జి నాయిని స్టాలిన్, రమేష్, అక్షయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

**కనగల్, ఆగస్టు 9 (జనం సాక్షి)**
కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలు తెస్తున్నందుకు నిరసనగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టే జైల్ బరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపెల్లి సత్తయ్య పిలుపునిచ్చారు.

### ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న

**నాగార్జునసాగర్ ఆగస్టు 9 ( జనంసాక్షి )**
నాగార్జునసాగర్,నందికొండ మున్సిపాలిటీ,పైలాన్ కాలనీ నందు ఆదివారం నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు బత్తుల శేఖర్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధి గా బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ బుసిరెడ్డి పాండన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని శాలువా పూలదండ తో సత్కారించి ఆశీర్వధించారు. అలాగే నందికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ నాయకులు, అభిమానులు బుసిరెడ్డి పాండన్న ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ బి.ఆర్.యస్ కౌన్సిలర్లు, మాజీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు,తిరుమలగిరి సాగర్ మాజీ వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్ రెడ్డి, బుసిరెడ్డి ఫౌండేషన్ అభిమానులు మరియు నందికొండ మున్సిపాలిటీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరు పించన్ అందేలా
## దరఖాస్తు చేసుకోవాలి
### గడ్డం వేణుగోపాల్ రెడ్డి



**మాడుగులపల్లి, ఆగస్టు 9 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు ప్రభుత్వం నూతన పింఛన్ల దరఖాస్తులకు అవకాశం కల్పించిన నేపథ్యంలో ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు గతంలో వివిధ కారణాల వల్ల పింఛన్ రాని వారు, నూతనంగా అర్హత సాధించిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతర అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అర్హత ఉన్న ఏ ఒక్కరూ సంక్షేమ ఫలాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ ప్రక్రియను చేపట్టిందని తెలిపారు కాబట్టి అర్హులైన వారందరూ అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని, ఈ విషయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించాలని వేణుగోపాల్ రెడ్డి ఆ ప్రకటనలో కోరారు.



## సారాయి తో ఒక ద్విచక్ర వాహనం పట్టివేత
### చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టు వద్ద 50 లీటర్ల నాటు సారా యి తో ఒక ద్విచక్ర వాహనం పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు10 జనంసాక్షి**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ సిహెచ్ .శ్రీనివాస్ ఎస్ఐ సిహెచ్ .శ్రీహరి రావు మరియు సిబ్బంది కలిసి తాలి పేరు ప్రాజెక్ట్ వద్ద గల పంప్ హౌస్ సమీపాన వాహన తనిఖీలు నిర్వహించుచుండగా అనుమానాస్పదంగా వచ్చుచున్న ఒక ద్విచక్ర వాహనాన్ని (ఖీవణ నినీ. ఎఉ 28 ఏ 0292 ) ఆపి తనిఖీ చేయగా దానిపై ఒక ప్లాస్టిక్ డ్రమ్ములో 50 లీటర్ల నాటు సారాయి లభ్యమైంది ఇట్టి నాటు సారాయిని o1) పర్సిక సుధాకర్ నా/నా సీతయ్య o2) పోడియం సాంబశివరావు నా/నా లక్ష్మయ్య లు తోగ్గుడెం నుండి చర్ల కు తరలిస్తూ పట్టుబడినారు. తదుపరి విచారణ నిమిత్తం ఇద్దరు ముద్దాయిలను, 50 లీటర్ల నాటుసారాయి మరియు ఒక ద్విచక్ర వాహనాన్ని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించడమైనది.ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుల్స్ రాజు, వీరబాబు, ప్రసన్న కుమార్, ఉపేందర్ లు పాల్గొన్నారు..



## నేనావత్ సతీష్ మృతి బాధాకరం
### దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**చందంపేట ఆగస్టు 09 (జనంసాక్షి)**
నేరడుగొమ్ము మండలం పడమటి తండాకు చెందిన నేనావత్ సతీష్ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం పడమటి తండాలో నేనావత్ సతీష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రమావత్ రవీంద్ర కుమార్, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్ మృతి పట్ల తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు. సతీష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఖంఅూ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ అరేకంటి రాములు, పల్స వెంకటయ్య, కుంటిగోర్ల నాగరాజు, మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గడువు సెప్టెంబర్ 9 వరకు పొడిగింపు

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 9 (జనంసాక్షి)**
నగరంలోని ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలప్రాంగణంలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్లో యూజీ, పీజీ, డిప్లొమసర్టిఫికేట్ కోర్సులకు సంబంధించిన ప్రవేశాల ప్రక్రియను సెప్టెంబర్ 9వ తేదీ వరకు పొడిగించారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకిరుల్లా, ప్రాంతీయ అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ డా.గుగులోత్ వీరన్నఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.
2026-27 విద్యా సంవత్సరానికి గాను నూతనంగా ఎం.ఎస్సీ. కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్× కోర్సులు అందుబాటులోకి వచ్చాయని, జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.అదేవిధంగా, డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం మరియు పీజీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజులను సకాలంలో చెల్లించాలని సూచించారు.మరిన్ని వివరాలకు కళాశాలలోని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ ను ఉదయం 11 గంట నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సంప్రదించాలని సూచించారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**○చదువు మధ్యలో మానేసిన వారికి సదవకాశం**
**○కో ఆర్డినేటర్, హెచ్ఎం వై. కృష్ణయ్య**

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 9 (జనం సాక్షి):**
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పోచంపల్లి ఉన్నత పాఠశాల కో-ఆర్డినేటర్, హెచ్ఎం వై. కృష్ణయ్య తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన వారు ఓపెన్ టెన్త్, 15 సంవత్సరాలు నిండిన వారు ఓపెన్ ఇంటర్లో చేరేందుకు అర్హులని పేర్కొన్నారు. ఎస్ఎస్సీ ఉత్తీర్ణులు ఓపెన్ ఇంటర్లో అడ్మిషన్ పొందవచ్చన్నారు. చదువు మధ్యలో మానివేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్ కోసం అవసరమైన ధ్రువపత్రాలతో పోచంపల్లి ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు. వివరాలకు 8341960246, 9949304118 నంబర్లను సంప్రదించాలన్నారు. అడ్మిషన్లకు ఆగస్టు 15 చివరి తేదీ అని తెలిపారు.



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
**ఆషాడ మాస గోరింటాకు కార్యక్రమంలో పాల్గొన్న హుజూర్నగర్ మున్సిపాలిటీ మహిళ కౌన్సిలర్లు**

## ఆకలిని జయించిన ఆత్మవిశ్వాసం

### డోర్నకల్ మిల్లీ స్కూల్ ( ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల) నుండి ఏఎస్ఐ వరకు బోనగిరి నాగేశ్వరరావు విజయోత్సాహం

**ఖమ్మం (జనంసాక్షి):**

**ఒక్క పూట భోజనం దొరకడమే గగనమైన దుర్భర పేదరికం.. రేపటి రోజు ఎలా గడుస్తుందో తెలియని అనిశ్చితి.. కానీ ఆ పేదరికం ఆయన సంకల్పం ముందు మోకరిల్లక తప్పలేదు. డోర్నకల్‌లోని సామాన్య 'మిల్లీ స్కూల్' మట్టి నేలల నుండి మొదలైన ఆ బాలుడి ప్రయాణం, నేడు పోలీస్ శాఖలో అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ స్థాయికి చేరి ఒక నిలువెత్తు విజేతగా నిలిచింది. ఆయనే బోనగిరి నాగేశ్వరరావు.**

అమ్మ, నాన్న ఇచ్చిన ధైర్యం.. అన్నయ్య చూపిన మార్గం, జీవిత భాగస్వామి ప్రోత్సాహం
డోర్నకల్‌కు చెందిన కనకయ్య, రాధమ్మ దంపతుల నిరుపేద కుటుంబంలో నాగేశ్వరరావు జన్మించారు. ఇంట్లో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తల్లి రాధమ్మ గారు నూరిపోసిన విలువలు, నేర్పిన క్రమశిక్షణ ఆయన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాయి. కుటుంబ పరిస్థితులను అధిగమించి తమ్ముడు ఉన్నత స్థాయికి వెళ్లాలని అన్నయ్య బోనగిరి శ్రీనివాసరావు నిరంతరం ప్రోత్సహించారు. అన్నయ్య ఇచ్చిన అండదండలు, స్ఫూర్తితోనే నాగేశ్వర రావు పోటీ పరీక్షలకు సిద్ధమై, ఆగస్టు 2, 1990న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.

**విద్యాభ్యాసం - సవాళ్ల ప్రయాణం**
ప్రాథమిక విద్యను డోర్నకల్ మిల్లీ స్కూల్ (డోర్నకల్) లో 1 నుండి 7వ తరగతి, ఉన్నత విద్య జడ్పీఎస్ఎస్ డోర్నకల్ లో 8 నుండి 10వ తరగతి 1983లో పూర్తి చేశారు. చిన్నతనంలో ఎదురైన ఆకలి కేకలు, పేదరికపు అనుభవాలే ఆయనను లోపలి నుంచి బలమైన ఆశా వహిగా, కష్టపడే తత్వం ఉన్న యోధుడిగా మార్చాయి.

**37 ఏళ్ల నిబద్ధత ప్రజా సేవలో అగ్రగామి**
కుటుంబ బాధ్యతలను చూసుకుంటూ తనకు ప్రోత్సాహం అందించారు ఆయన జీవిత భాగస్వామి బోనగిరి విజయలక్ష్మి. పోలీస్ యూనిఫాం ధరించిన నాటి నుండి నేటి వరకు క్రమశిక్షణే ఊపిరిగా విధులు నిర్వహించారు. ఖమ్మం పేరూరు, అశ్వారావుపేట, గార్ల రైల్వే వీధుల్లో, కొణిజర్ల, ఖమ్మం ట్రాఫిక్ విభాగాలలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందించారు. పట్టణ శాంతిభద్రతలలో ఖమ్మం వన్ టౌన్, త్రీ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో కీలక బాధ్యతలు నిర్వహించి అధికారుల మెప్పు పొందారు.



**విజేతగా ఉన్నత శిఖరానికి..**
హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది, ఖమ్మం టూ టౌన్‌లో సమర్థవంతంగా పనిచేసిన నాగేశ్వరరావు, సుదీర్ఘ 37 ఏళ్ల అంకితభావంతో కూడిన సేవలకు గుర్తింపుగా జూలై 30, 2026న అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ గా పదోన్నతి అందుకున్నారు. పేదరికం అనేది పుట్టుకతో వచ్చే ఒక పరిస్థితి మాత్రమే. అది మన భవిష్యత్తును నిర్ణయించలేదు. నిజాయితీ, కష్టం, కుటుంబం ఇచ్చే ప్రోత్సాహం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించ వచ్చు అని బోనగిరి నాగేశ్వరరావు జీవితం మరోసారి నిరూపించింది. ఒక్క పూట భోజనం కోసం అల్లాడిన స్థాయి నుండి, సమాజానికి రక్షణ ఇచ్చే ఒక శాఖలో అత్యున్నత రికార్డుతో ఏఎస్ఐగా ఎదిగిన నాగేశ్వరరావు జీవిత ప్రయాణం నేటి తరానికి మహోన్నత స్ఫూర్తిదాయకం

# ఖమ్మంలో వైభవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## ఆకట్టుకున్న విద్యార్థుల నృత ప్రదర్శనలు





**ఖమ్మం, (జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు (డీడీ) ఎం. ఫిరంగి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని గిరిజన తెగల మధ్య సమన్వయం అవసరమని, స్వయం ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పనకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. గిరిజన పిల్లలు చదువుల్లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. గిరిజన పండుగల నిర్వహణతో పాటు ప్రాంతాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇస్తూ, ప్రజలందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం (టీఎస్‌టీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరు నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల హక్కుల పరిరక్షణ, గిరిజనుల అభివృద్ధికి అధికారులు ముందస్తు ప్రణాళికలతో వ్యవహరించాలని, అన్ని తెగలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని కోరారు. ఈ వేడుకల్లో గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి (ఏటీడీఓ) పి. రమేష్, ఏసీఎంఓ ఎల్. రాములు, రెండో టౌన్ సీఐ బాలకృష్ణ, తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం నాయకుడు భూక్య వీరభద్రం, అఖిల భారత ఆదివాసీ వికాస్ పరిషత్ (ఏబీవీఎస్) జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రామ్మూర్తి నాయక్, ఏబీవీఎస్ నాయకులు కిషన్ నాయక్, వీరన్న, బిక్కి నాయక్, భీముడు నాయక్, ఖమ్మం జిల్లా ఆదివాసీ నాయకుడు సున్నం సతీష్, ఎరుకల కుల సంఘం నాయకుడు పుట్టబంతి బాలస్వామి, టీఎస్‌టీటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంగ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బద్రు నాయక్, బంజారా నాయకుడు రాంబాబు, ఏబీవీఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు తారాదేవి, సేవాలాల్ సేన విద్యార్థి సంఘ నాయకుడు సాయికుమార్, ప్రతినిధి మంగీలాల్ జాదవ్, టీఎస్‌టీటీఎఫ్ ఉపాధ్యాయ నాయకులు రాందాస్, సీతారాం, రమేష్, బాలాజీ, రాంజీ, మత్రు నాయక్, శ్రీనివాస్, హరి తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలోని అన్ని బంజారా, ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ కార్యాలయ సిబ్బంది, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎంలు), వసతి గృహ సంక్షేమాధికారులు (హెచ్‌డబ్ల్యూఓలు), గిరిజన యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పాయం దంపతులకు పోతిరెడ్డి దంపతుల ఆత్మీయ ఆహ్వానం

**బూర్గంపహాడ్ ఆగస్టు 09 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ సత్యావతి దంపతులు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దంపతులను ఆదివారం మణుగూరులోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పోతిరెడ్డి దంపతుల కుమారుడి వివాహం సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులకు ఆత్మీయంగా వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. వివాహ వేడుకకు తప్పక హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలకు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలి

### డీసీసీ ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం డిమాండ్

**పినపాక, ఆగస్టు 09(జనం సాక్షి):**



పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డు నుంచి కరకగూడెం మీదుగా తాడ్వాయి వరకు వెళ్లే ప్రధాన రహదారిపై ఇసుక లారీల రాకపోకలను తక్షణమే నిలిపివేసి, వాటికి ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పినపాక మండల కేంద్రంలో మాట్లాడారు. ఈ మార్గం సాధారణ ప్రజా రవాణాకు కీలకంగా ఉందని, నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని తెలిపారు. గత కొద్దిరోజులుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాది భారీ ఇసుక లారీలు ఈ మార్గంలో తిరుగుతున్నాయని, దీంతో రహదారి దెబ్బతినడంతోపాటు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. లారీల అతివేగం, ఓవర్‌లోడింగ్ కారణంగా రహదారిపై పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయని, పినపాక, కరకగూడెం, తాడ్వాయి మండలాల ప్రజలు, వాహనదారులు భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందన్నారు.ఈ సమస్యపై పరిసర ప్రాంతాల ప్రజలు తనను ఆశ్రయించి లారీల రాకపోకలను నిలిపివేయాలని కోరారని రామనాథం తెలిపారు. అధికారులు స్పందించకపోతే రోడ్డుపై ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఏడుళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి, ఇసుక లారీలను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



## ఘనంగా భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం ఆగస్టు 09 (జనంసాక్షి)**
భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం భద్రాద్రి రామయ్య నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణ దారణ, యజ్ఞోపవీతదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వామి వారి మూలవరుల దర్శనంతో పాటు అన్నప్రసాద సౌకర్యం భక్తులకు కల్పించారు.

## నాటుసారా, ద్విచక్ర వాహనం పట్టివేత

**భద్రాచలం ఆగస్టు 09 (జనంసాక్షి)**



ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు చర్ల మండలం తాలిపేరు పంపు హౌజ్ వద్ద 50 లీటర్ల నాటుసారాతో పాటు ఒక ద్విచక్ర వాహనంను పట్టుకున్నారు. భద్రాచలంలో ఆదివారం ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ సీహెచ్ శ్రీనివాస్, ఎస్సై శ్రీహరిరావులు వివరాలు వెల్లడించారు. తాలిపేరు పంపు హౌజ్ వద్ద ముందస్తు సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక ద్విచక్ర వాహనంపై డ్రమ్ములో 50 లీటర్ల నాటుసారాయి లభ్యమైంది. దీంతో పర్సిక సుధాకర్, పొడియం సాంబశివరావు అనే వ్యక్తులను అరెస్టు చేసి భద్రాచలం ఎక్సైజు స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితులిద్దరు చర్ల మండలం తోగ్గూడెం నుంచి చర్ల మండల కేంద్రంకు సారాయిని తరలిస్తుండగా పట్టుబడ్డారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుళ్లు రాజు, వీరబాబు, ప్రసన్నకుమార్, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## వర్షాల కోసం వరుణయాగం..

- నాగార్జునసాగర్‌కు భద్రాద్రి వైదిక బృందం.
- నేడు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో యాగం.. సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు.



**భద్రాచలం ఆగస్టు 09 (జనంసాక్షి) :** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలకు సుభిక్షం చేకూరాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నాగార్జునసాగర్‌లో వరుణయాగం నిర్వహించ నున్నారు. ఈ యాగంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చెందిన వైదిక బృందం నాగార్జునసాగర్‌కు తరలివెళ్లింది. ఆలయానికి చెందిన 11 మంది వైదికులతో పాటు పరిపాలన సిబ్బంది ప్రత్యేక వాహనంలో శనివారం బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న ఈ వరుణయాగంలో భద్రాద్రి రామాలయ వైదికులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, చెరువులు, జలాశయాలు నిండాలని, కరువు కాటకాలు దరిచేరకుండా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ యాగంలో ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. భద్రాద్రి రామాలయ వైదిక బృందం వరుణయాగంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# వైద్య రంగంలో హిమ ప్రత్యూషకు అరుదైన అవకాశం

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 9(జనంసాక్షి )**
అమెరికాలోని క్లీవ్‌ల్యాండ్ క్లినిక్, ఒహాయోలో ఫిజిషియన్ అసిస్టెంట్ క్లినికల్ అసోసియేట్ గా ఎంపికైన డా. పారుపల్లి హిమ ప్రత్యూషను కమ్మ మహాజన సంఘం, ఖమ్మం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. స్వర్ణభారతి కమ్మవారి కల్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, సభ్యులు హిమ ప్రత్యూషను శాలువాతో సత్కరించి అభినందించారు.సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ మాట్లాడుతూ వైద్య విద్యలో ప్రతిభ కనబరిచి ప్రపంచ ప్రఖ్యాత క్లీవ్‌ల్యాండ్ క్లినిక్‌లో కీలక బాధ్యతకు ఎంపిక కావడం హిమ ప్రత్యూష ప్రతిభకు నిదర్శనమన్నారు. ఆమె సాధించిన విజయం ఖమ్మం జిల్లాతో పాటు తెలుగు సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. కష్టపడి లక్ష్యాన్ని సాధించాలనుకునే యువతకు హిమ ప్రత్యూష ప్రస్థానం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రధాన కార్యదర్శి చావా రాము మాట్లాడుతూ హిమ ప్రత్యూష విజయానికి ఆమె తల్లిదండ్రులు పారుపల్లి అమర్ చందు (అడ్వకేట్), పారుపల్లి వెంకట నాగలక్ష్మిల ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, విలువలతో కూడిన పెంపకం ప్రధాన కారణమన్నారు. తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహాన్ని అభినందిస్తూ వారిని కూడా సంఘం తరపున ప్రత్యేకంగా అభినందించారు . హిమ ప్రత్యూష భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.డా. హిమ ప్రత్యూష మాట్లాడుతూ తనను ఘనంగా సన్మానించిన కమ్మ మహాజన సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం వెనుక తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువులు అందించిన ప్రోత్సాహం, సహకారం ఉందన్నారు. అమెరికాలో లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య రంగంలో తనవంతు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ గొర్కి, సంఘం ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి పాల్గొన్నారు. కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూపరాణి, పోతినేని భూమేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, బతినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

